విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 17, సెప్టెంబరు - 2024 8 పేజీలు

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి..హత్య అంటున్న బంధువులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : మండలంలోని రంగ సముద్రం పంచాయతీ మైదుకూరు రోడ్లో ఉన్న హెచ్ పి పెట్రోల్ బంక్లో ఈదుల పల్లెకు చెందిన లక్కినేని రమేష్ అనే యువకుడు పంప్ ఆపరేటర్ గా పని చేస్తూ పెట్రోల్ బంకు పక్కనే ఉన్న ఆర్ అండ్ బి ఆఫీస్ ఆవరణంలో ఉన్న చెట్టుకు రాత్రి దాదాపు రెండు గంటల సమయంలో ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలుస్తుంది. రమేష్ చెట్టుకు వేలాడడం చూసిన బంకులో పనిచేస్తున్న మరో యువకుడు తెల్లవారు జామున పోరుమామిళ్ల ఎస్ఐకి సమాచారం తెలియజేశారు. వెంటనే పోరుమామిళ్ల ఎస్ఐ కొండారెడ్డి సంఘటన స్థలాన్ని మృతి చెందిన రమేష్ను పరిశీలించారు. విషయాన్ని సిఐ తెలియజేయడంతో ఆయన కూడా వచ్చి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడు రమేష్ కుటుంబ సభ్యులు బంధువులు రమేష్ ఆత్మహత్య చేసుకోలేదని ఎవరో హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరి స్తున్నారని ఆరోపిస్తున్నారు. హత్య కేసుగా నమోదు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేస్తూ రోడ్డుకు అడ్డంగా ధర్నా నిర్వహించారు. సిఐ శ్రీనివాసులు ఎస్ఐ కొండారెడ్డి జోక్యంతో ధర్నాని విరమించి తమకు న్యాయం చేయాలని సీఐని ఎస్ఐని కోరారు. కొంతమంది బంధువులు మృతదేహాన్ని పోస్టు మార్టంకు తరలించడానికి ఒప్పుకోక పోవడంతో ఉదయం నుండి

2

కండిషన్ లేని 108 వాహనంతో అవస్థలు.?

వాహనాలపై జిల్లా మెడికల్ అధికారులు దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : మండలానికి ప్రభుత్వం ఒక 108 వాహనాన్ని కేటాయించడంతో అందులో భాగంగానే బ్రహ్మంగారి మఠానికి 108 వాహనం రిపేర్ రావడంతో వేరే వాహనం అధికారులు ఇవ్వడంతో ఈ వాహనంలో సరిగా కండిషన్ లేకపోవడం డోరు, లాకులు సరిగా పనిచేయకపోవడం 108 వాహన సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. పేషెంట్ల దగ్గరకు వెళ్ళినప్పుడు లాకులు రాకపోవడం వెనుక భాగాన సరిగా లేకపోవడం వాహనం కండిషన్ లేకుండా పోతోందని ఈ విషయంగా జిల్లా అధికారులు దృష్టి సారించి వాహనాన్ని బ్రహ్మంగారి మఠానికి కేటాయించిన వాహనాన్ని అందించాలని ప్రతి నిత్యం ప్రజల ఆరోగ్యం ప్రాణాలు కాపాడే వాహనాలు కండిషన్ లో ఉండే విధంగా చూడాలి. బ్రహ్మంగారిమఠం మండలానికి కేటాయించిన వాహనం అందించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలి. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో దివంగత సీఎం వైయస్ రాజశేఖరరెడ్డి ఆయన స్థాపించిన 108 వాహనాలను కండిషన్ లో ఉండే విధంగా ప్రజల ప్రాణాలను కాపాడే ప్రయత్నం 108 వాహనం సిబ్బంది వాహనాలు కండిషన్లో ఉండే విధంగా చూడాలని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వాహనాలను కనీసం ఉండే విధంగా చూడాలని అటు ప్రజలు సిబ్బంది కోరుతున్నారు.

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశం

విశాలాంధ్ర-రాయచోటి : ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు "స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత" అనే ఇతి వృత్తంతో "స్వచ్ఛతాహి సేవ - 2024" కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లాలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ దేశంలో స్వచ్ఛభారత్ మిషన్ను ప్రారంభించి 10 సంవత్సరాలైన సందర్భంగా దేశవ్యాప్తంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 1 వరకు "స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత" అనే ఇతివృత్తంతో స్వచ్ఛతాహి సేవ పరిశుభ్రత కార్యక్రమాలు, అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ దివస్ను నిర్వహించబోతున్నామన్నారు.జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో 15 మంది అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, వాటిని అక్టోబర్ 1వ తేదిలోగా ఆయా గ్రామాలలోని యువత, స్వయం సహాయక సంఘాలు, పాఠశాల, కళాశాలల విద్యార్థులు, రైతులు, స్వచ్ఛంద సంస్థలు తదితరులతో కూడిన ప్రజా సమూహం సహాయంతో శ్రమదానం ద్వారా పరిశుభ్రపరచాలన్నారు. అక్టో బర్ 2న జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అవార్డులు, సఫాయి మిత్రలకు సన్మానం ఉంటాయన్నారు.ఈ నెల 17న స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభ మవుతుందని, 17న మానవ హారం (హ్యూమన్ చైన్), 18న మొక్కలు నాటే కార్యక్రమం, 19న స్వచ్ఛత హి సేవ కార్యక్రమం గురించి ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం, 20న పాఠశాల స్థాయిలో "స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత" గురించి సాంస్కృతిక కార్యక్రమాలు, 21న క్విజ్ వ్యాసరచన పోటీలు, 22న ఈ కార్యక్రమ ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియా, డిజిటల్ మీడియాలో అప్లోడ్ చేసి మరింతమందికి అవగాహన కలుగజేయడం, 23 న వేస్ట్ ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహణ, 24 న గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించడం, 25న సఫాయి కార్మికులకు అందుతున్న సేవల గురించి సర్వే చేయడం, 26న వైద్య శిబిరాలు నిర్వహించడం, ఈ విధంగా 2వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛతహి సేవా కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

టైలింగ్ పాండ్ నిర్వహణలో యుసిఐఎల్ నిర్లక్ష్యం.?

విశాలాంధ్ర -వేముల : వేముల మండలం ఎం తుమ్మల పల్లి వద్ద ఉన్న యురేనియం సంస్థ నుండి వెలువడే వ్యర్థాలను నీలువ చేసేందుకు ఏర్పాటు చేసినటువంటి టైలింగ్ పాండ్ నిర్వహణలో యుసిఎల్ సంస్థ నిర్లక్ష్యం వహిస్తుందని కేకే కొట్టాల గ్రామస్తులు వాపోతున్నారు ఆరు నెలల్లో రెండవ సారి ఈ టెల్లింగ్ పైపులు లీకేజీ అయ్యాయి యురేనియం వ్యర్థాలు పంటపొలాల్లోకి వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం కేకే కొట్టాల గ్రామం సమీపాన పైపులు లీకేజీ కావడంతో యురేనియం వ్యర్థాలురైతుల పొలాలలో లీక్ అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి చేరుకొని విషయాన్ని యురేనియం అధికారులకు తెలియజేశారు వారు మరమ్మత్తులు చేయడానికి వచ్చినప్పుడు యురేనియం సంస్థ అధికారులను స్థానిక ప్రజలు అడ్డుకున్నారు2009 నుంచి తమ సమస్యలు పరిష్కారం చూపకుండా నిత్యం ఇలా వ్యర్థ పదార్థాలను వదిలేస్తూ తమ ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని అక్కడికి వచ్చిన అధికారులను నిలదీశారు దీనితో ఉదయం సంస్థ అధికారులు పులివెందుల డిఎస్పి మురళి నాయక్కు సమాచారాన్ని

2

తుమ్మలపల్లె అభివృద్ధికి రూ.51లక్షలు

ఎమ్మెల్యే 'ఆది' సూచనలతో పనులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని తుమ్మలపల్లె గ్రామంలో రూ.51లక్షలు ఎన్ఆర్జీఎస్ నిధులతో అభివృద్ధి పనుల ప్రారంభానికి రంగం సిద్దమైంది. స్థానిక ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి సూచనల మేరకు గ్రామంలో పలు పనులు మరో వారం రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఇది వరకటి రూ.21లక్షలకు ప్రస్తుతం మరో రూ.30లక్షలు ఈ పనులకు వెచ్చించనున్నారు.గ్రామంలో సిమెంటు రోడ్లు, మురుగుకాలువలు నూతనంగా నిర్మించనున్నారు. ఈ మేరకు అధికారులు పంపిన ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. దీంతో గ్రామ రూపురేఖలు మారనున్నాయి. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కలుగనున్నాయి.

ఉజ్వల పోరాటాల చరిత్ర ఏఐటీయూసీ

ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్ర నాథ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాల చరిత్ర పుటల్లో నుండి ఉజ్వల పోరాటాలు చేస్తూ 1920లోనే ఆవిర్భవించిన విప్లవ కెరటం ఏఐటీయూసీ అని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్ర నాథ్ అన్నారు. స్థానిక ఎస్డీఎస్ ఫంక్షన్ హాలులో ఆంధ్రప్రదేశ్ స్కీం వర్కర్స్ రాష్ట్ర స్థాయి సైద్ధాంతిక శిక్షణా తరగతులు ముగింపు సంధర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీంద్ర నాథ్ హాజరయ్యారు. ఏఐటీయూసి చరిత్ర ఉజ్వల ఘట్టాలు అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీంద్ర నాథ్, ప్రపంచీకరణ ఆర్థిక సామాజిక రంగాలలో పాత్ర అనే అంశంపై ఎం.వెంకయ్య, మహిళా చట్టాలు తీరుతేన్నులు అంశంపై రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి బోధించారు. ఈ సంధర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం మా జన్మ హక్కు అని నినదించి అనేకమంది విప్లవ వీరులు సర్దార్ భగత్ సింగ్, లాల లజపతిరాయ్, సుభాష్ చంద్రబోస్, ఎస్ఏ దాంగ్రే, జవహర్ లాల్ నెహ్రూ, బాలగంగాధర్ తిలక్, వివి గిరి, ఇంద్రాజిత్ గుప్తా, గురుదాస్ దాస్ గుప్తా తదితర గొప్ప నాయకులు ఏఐటీయూసీకి నాయకత్వం వహించారని బ్రిటిష్ వారిని ఈ దేశం

2



ఉపాధ్యాయుడి దాష్టీకం

విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు.

ఉపాధ్యాయుడిపై చర్యలు లేకుండా రాజీ ప్రయత్నం

విశాలాంధ్ర-గాలివీడు: తాను చెప్పిన మాట వినలేదన్న కారణంతో అత్యంత అమానుషంగా ఉపాధ్యాయుడు విద్యార్థిని కొట్టి గాయపరచిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.తల్లిదండ్రులు కథనం మేరకు అన్నమయ్య జిల్లా గాలివీడు మండలకేంద్రం బస్టాండు వద్ద నివాసముంటున్న లియాఖత్ అలీఖాన్ కుమారుడు సర్ఫరాజ్ అలీఖాన్ స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్నాడు.రోజువారీ లాగానే గురువారం పాఠశాలకు వెళ్ళాడు.మార్కుల పత్రం తీసుకోవడానికి వెళ్ళలేదన్న కారణంతో ఆగ్రహించిన ఆంగ్ల ఉపాధ్యాయుడు రవి వెదురు

2

యువకుడి మృతి..హత్య అంటున్న బంధువులు

(మొదటి పేజీ తరువాయి)

మధ్యాహ్నం వరకు పోలీసులు వేచి చూడాల్సి వచ్చింది. టీడీపీ నాయకుడు కొండా కృష్ణారెడ్డి చొరవతో మృతుడి బంధువులు సీఐ హామీతో శవ పరీక్షకు ఒప్పుకున్నారు. సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ పోస్టుమార్టం రిపోర్టు ప్రకారం హత్య అయితే కేసు నమోదు చేసి ఇందులో నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆత్మ హత్యగా రిపోర్టు వస్తే ఆత్మహత్య కేసు నమోదు చేస్తామన్నారు. చనిపోయిన మృతుడు రమేష్ కుటుంబ సభ్యులకు న్యాయం చేస్తామని తెలిపారు.

టైలింగ్ పాండ్ నిర్వహణలో యుసిఐఎల్ నిర్లక్ష్యం.?

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడంతో రైతులతో చర్చించడానికి ఆయన సంఘటన స్థలాని పరిశీలించారు అక్కడున్న స్థానిక రైతులతో సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. అయితే ఈ సమస్య ఇప్పటిది కాదని 2009 టైలింగ్ పాండ్ ఏర్పాటూ అయిన నుంచి ఉందని అనేకమార్లు యురేనియం వ్యర్థాలు మా పంటపొలాల్లోకి వచ్చి సారవంతమైన భూములను ఎందుకు పనికిరాకుండా చేసిందని అయినా యురేని యం అధికారులు ఎలాంటి పరిహార చర్యలు చేపట్టలేదని వాపో యారు. ఆరు సంవత్సరాల క్రితం అప్పటి యురేనియం సంస్థ సిఎండి అన్సారి కూడా ఈ టైలింగ్ పాండు వ్యర్థాల వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు కేకే కొట్టాలకు వచ్చారని అక్కడి రైతులు డీఎస్పీకి వివరించారు. అయితే అనేక సార్లు చెప్పినా యురేనియం సంస్థ వారు టైలింగ్ పాండ్ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తమ ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు వాపోయారు సంస్థ వల్ల సారవంతమైన భూములు బీడు భూములుగా మారాయని పంటలు పండలేదని దీనితో మేము అప్పులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు అలాగే ప్రతి ఒక్కరికి ఆరోగ్య సమస్యలు ఉన్నాయని ఈ రేడియేషన్ వల్ల అందరూ అనారోగ్యాలు గురవుతు న్నారు. చికిత్స కోసం కూడా డబ్బులు లేని పరిస్థితికి దిగజారామని తెలిపారు సంస్థ వారు తమ భూములు కొనుగోలు చేసి మాకు నష్టపరిహారాన్ని అందిస్తే ఈ ఊరును వదిలేసి వెళ్ళిపోతామని రైతులు చెబుతున్నారు అయితే ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఇలా సమస్య వచ్చినప్పుడు మాయమాటలు చెప్పి ఆ సమస్య పరిష్కారం అయిన తర్వాత తమను పట్టించుకునే నాథులే లేరని వారు వాపోయారు అలాగే సమస్య పరిష్కారం కోసం ఎన్నో సార్లు ధర్నాలు చేసిన అధికారులలో చలనం లేదు. వీళ్లకు సమస్యలు వచ్చినప్పుడు మాత్రం మేము గుర్తుకు వస్తాం లేక పోతే మమ్మల్ని పట్టించుకునే నాథుడే లేరని తెలిపారు. అయితే డీఎస్పీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తాము కచ్చితంగా కృషి చేస్తామని హామీ ఇవ్వ డంతో రైతులు అక్కడి నుంచి వెళ్లి తిరిగారు డీఎస్పీ వెంట ఆర్కే వ్యాలీ సిఐ నాగరాజు వేముల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది యురేనియం సంస్థ అధికారులు ఉన్నారు.

ఉపాధ్యాయుడి దాష్టీకం

(మొదటి పేజీ తరువాయి)

కర్రతో విచక్షణా రహితంగా కొట్టాడు. ఛాతీ పైన, మోచేతి పైన, పిరుదలపైన తీవ్ర గాయాలైన్నప్పటికీ భయపడిన సర్ఫరాజ్ మాత్రం రెండు రోజుల పాటు ఇంట్లో ఈవిషయం గురించి ప్రస్తావించలేదు. శు క్రవారం ఉదయం మజీద్ కు వెళ్లాలన్న ఉద్దేశ్యంతో స్నానానికి వెళ్లిన సర్ఫరాజ్ తన శరీరంపై కమిలిపోయివున్న గాయాలను ఇంట్లో కుటుంబ సభ్యులు గమనించి ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఈ గాయాలు ఎలా అయ్యాయంటూ తల్లిదండ్రులు విద్యార్థిని నిలదీయగా పాఠశాలలో జరిగిన విషయం చెప్పాడు. వెంటనే ఆగ్రహించిన తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడిని చారవాణి ద్వారా సంప్రదించగా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడంటూ వారు ఆరోపిస్తున్నారు. ఇదే విషయమై మండల విద్యాధికారిని వివరణ కోరగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇదిలా ఉండగా తమ పిల్లాడిపై దాడిచేసి గాయపరచిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తుండగా, మూడు రోజులు సెలవుదినాలు రావడంతో ఎలాగైనా కేసులు, చర్యలు లేకుండా సదరు ఉపాధ్యాయుడిని కాపాడాలన్న లక్ష్యంతో కొందరు ఉపాధ్యాయ సంఘ నాయకులు రాజకీయంగా, అధికారుల వద్ద నుండి ఒత్తిడి తెస్తూ రాజీ చేసే ప్రయత్నాలు బలంగా చేస్తున్నట్లు సమాచారం.

ఉజ్వల పోరాటాల చరిత్ర ఏఐటీయూసి

(మొదటి పేజీ తరువాయి)

నుంచి తరిమికొట్టేందుకు ఏఐటీయూసీ ప్రముఖ పాత్ర పోషించిందని అన్నా రు. స్వాతంత్ర్యం అనంతరం కార్మిక హక్కుల సాధన కోసం, అనేక చట్టాల రూపకల్పనకు ఏఐటీయూసీ పునాది వేసిందని అన్నారు. కార్మికులు పనిచేసే ప్రదేశంలో మౌళిక వసతులతో పాటు పని భద్రత మౌళిక సదుపాయాలు, కనీస వేతనాలు అమలుకై ఉద్యమించింది అన్నారు. దేశంలో అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి సంఘటిత రంగంలో ఉన్న కార్మికుల న్యాయమైన సమస్యల పోరాటంలో ముందుంది అన్నారు. ఈ తరుణంలో ఏఐటీయూసీ పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకొని దేశంలో అభద్రతా భావంతో పనిచేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న మహిళ కార్మికుల వేతనాల పెంపుదలకై ఐక్యంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. అంగన్వాడి ఆశ, మధ్యాహ్నం భోజన పథకం స్కావెంజర్స్ తదితర కార్మికులను కేంద్ర ప్రభుత్వాలు ఉద్యోగులుగా తక్షణమే గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. నరేంద్ర మోడి ప్రభుత్వం తీసుకువచ్చిన 44చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించడాన్ని వ్యతిరేకిస్తున్నా మన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలపై రక్షణకై పోరాటం చేయాలన్నారు. అనేక పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ లేకుండా పోయిందని పని గంటలకు విధానం లేదని వేతనాలు అందనంత దూరంలో ఉన్నాయని వారి హక్కుల కోసం పోరాటం చేయాలని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు అమలు చేస్తున్న అన్ని సదుపాయాలు స్కీం కార్మికులకు కూడ అమలు చేయాలని వేతనాలు పెంపుదల చేసి పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్ గ్రాడ్యుటి సౌకర్యం కల్పించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కార్మిక వర్గానికి ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని నిర్లక్ష్యం చేస్తే పోరాట బాట పడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ స్కీమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు లలితమ్మ, మంజుల, రమేష్ బాబు, స్రవంతి, సుభాషిణి, బాలకృష్ణ, శాంతి, ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, చాంద్ బాష తదితరులు పాల్గొన్నారు.

రాయచోటిలో గణనాథునికి

కోలాహలంగా వీడ్కోలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రాయచోటి పట్టణంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహలకు 10 రోజులుగా అత్యంత వైభవంగా ఉత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ క్రమంలో 10 వ రోజు పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని మిగిలిన విగ్రహాలకు నిమజ్జన వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ క్రమంలో పట్టణంలోని ప్రధాన రహదారుల్లో గణేషుడు వాహనం మీద ఊరేగుతూ భక్తులకు దర్శనమి చ్చారు. మంగళ వాయిద్యాలతో భాన సంచా కాలుస్తూ రంగులు చల్లుకొని చిందులు వేస్తూ ఆనందోత్సాహాల నడుమ గణనాథుని నిమజ్జన ఊరేగింపు నిర్వహించారు. డీజె సంగీతం నడుమ చెక్కభజనలు, కోలాటాలు నిర్వహించి కన్నుల పండువగా ఊరేగింపు కొనసాగింది. పట్టణంలో అడుగడుగునా గణేశు నికి దర్శించుకొని టెంకాలయలు కొట్టి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తలు చేపట్టారు. అన్నింటి నడుమ వినాయకుని నిమజ్జన కార్యక్రమానికి తరలించారు.

నేటి నుంచి ఒంటిమిట్టమండలంలో స్వచ్ఛ హాయ్ సేవలు ప్రారంభం

విశాలాంధ్ర - ఒంటిమిట్ట :సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు ఒంటిమిట్ట మండలంలో స్వచ్ఛత హాయ్ సేవలు ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో రెడ్డి ఇఓఆర్‌డి కుమార్ రంగయ్య తెలిపారు. స్వచ్ఛత హాయ్ సేవలనుభారత ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెనుకబడిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛత హాయ్ సేవల ను తీసుకుందన్నారు. అన్ని శాఖల అధికారులు పంచాయతీల వారీగా డేటా ఎంట్రీ అప్లోడ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

చివరి రోజున లంబోదరునికి ఘనంగా పూజలు

లడ్డు వేలంపాట దక్కించుకున్న వేటూరి శ్రీనివాసులు నాయుడు

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం జంగాలపల్లె గ్రామపం చాయతీ కమ్మ పాలెం గ్రామంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా9 రోజులు పూజలు అందుకున్న లంబోదరుడు సోమవారం గంగమ్మ ఒడిలోకి శోభాయాత్రగా నిమజ్జనానికి బయలుదేరాడు దారి పొడుగునా భక్తులు వివిధ రకాల పూలు గణపతికి సమర్పిస్తూ తమ మొక్కులు చెల్లించుకున్నారు వేద పండితులచే పూజలు అందుకున్న 5 కేజీల లడ్డు వేలంపాటలో రాజంపేట అసెంబ్లీ తెలుగు యువత ఉపాధ్యక్షులు ఏటూరి నాగభూషణం నాయుడు కుటుంబీకులు60 వేల రూపాయలకు దక్కించుకున్నారు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ యువ నాయ కులు దారపు నేని రాజా నాయుడు కు ఘనంగా సత్కరించి స్వామివారి ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత 26 సంవత్సరాలుగా వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నా యని ఈరోజు వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఎల్లవేళలా గణనాథుడి ఆశీర్వాదాలు ఉండాలని ప్రభుత్వం చేసే ప్రతి పనిలో తోడు నీడగా ఉండాలని ఆయన అన్నారు. ప్రభుత్వం వచ్చి రాష్ట్రంలో మూడు నెలలు మాత్రమే అయిందని అప్పుడే వైకాపా ప్రభుత్వం రాజకీయాలు చేయడం ఎంతవరకు సబబు అని ఆయన అన్నారు. సాక్షాత్తు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కొత్త ప్రభుత్వానికి ఆరు నెలలు టైం ఇస్తామని చెప్పి అప్పుడే ప్రభుత్వం పై బురద చల్లుతున్నాడని మా ప్రభుత్వానికి తొలి పూజ చేసే గణనాథుడు ఆశీర్వాదం ఎల్లవేళలా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీరాముల నాయుడు ఎంపీటీసీ లక్ష్మీదేవి, అయ్యప్ప నాయుడు, నాగభూషణం నాగ ముని రెడ్డి చెంచయ్య నాయుడు రాజశేఖర్ యాదవ్ పార్ల శ్రీనివాసులు తదితర మండల వాసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం పూజలో ప్రసాద్ బాబు

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: పట్టణంలోని కొత్తపేట రామాలయం దగ్గర వినాయక చవితి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన కార్యక్రమాలు సోమవారం రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ టీటీడీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణాధిపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రసాద్ బాబును సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు. అనంతరం ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా వినాయకుని ఆశీస్సులు వుండాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఊరేగింపు, నిమజ్జన ప్రాంతాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మధు, రమణ, శివ, గణేష్,అజయ్, సురేష్, ధర్మ,ప్రదీప్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నందలూరులో రైలు ప్రమాదం - తెగిపడిన యువకుడి చెయ్యి

విశాలాంధ్ర-నందలూరు: నందలూరు రైల్వే కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం రైలు కింద పడి యువకుడి చెయ్యి తెగిపడిపోయిన సంఘటన చోటుచేసుకుంది. గుంతకల్లుకు చెందిన కురుబ ధనుష్ పుత్తూరు సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. సోమవారం కాలేజీకి వెళ్లేందుకు గుంటకల్ నుండి 12163 ఎక్స్ప్రెస్ రైలులో పుత్తూరుకు వెళుతూ ప్రమాదవశాత్తు నందలూరులో అదే రైలు కిందపడి చెయ్యి పూర్తిగా తెగిపడిపోయింది. వెంటనే స్థానిక ఆర్పిఎఫ్, జి ఆర్ పి సిబ్బంది స్పందించి క్షతగాత్రుడిని రాజంపేట ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స కోసం 108 వాహనాన్ని సంప్రదించగా గంట ఆలస్యం అవుతుందని తెలపడం తో క్షతగాత్రున్ని ఆటోలో తరలించారు.

కోలాహలంగా వరసిద్ది వినాయకస్వామి నిమజ్జనం

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ కాపు వీధి వద్ద నాగిరెడ్డిపల్లె యూత్ ఆధ్వర్యంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి నిమజ్జన కార్యక్రమాని సోమవారం కోలాహలంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీపీ మేడ విజయ భాస్కర్ రెడ్డిాస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయకస్వామి నిమజ్జన కార్యక్రమాన్ని టెంకాయ కొట్టి నిమజ్జన రథాన్ని కదిలించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు కలిముల్లా ఖాన్, మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి, గుండ్లూరు మాజీ వాటర్ బోర్డు మెంబర్ వేణుగోపాల్ రెడ్డి, వైయస్సార్సీపీ నాయకులు గంగిరెడ్డి, తుమ్మల శ్రీధర్ గౌడ్, పెనుబాల నాగసుబ్బయ్య, విజయుడు, గంగిరెడ్డి, అది నారాయణ, కవిత, దేవి, అమ్మి, స్వర్ణ లత, సురేష్, పత్తి, మంజు, నితిన్, సురేష్, అబ్బు, మంజు, శివ, సుదర్శన్, నాని, బాబి, హరి కమిటీ సభ్యులు నాగేశ్వరావు, నాగయ్య, ఎముక దుర్గయ్య, టైలర్ నాగయ్య, మణి తదితరులు పాల్గొన్నారు.

చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్రవ్యాప్తంగా చేనేతలు,చేనేత పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీరభాస్కర్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు మండలం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.మండల అధ్యక్షుడుగా శిభ్యాల వెంకటరమణ, కార్యదర్శి మోడెం. రాము,ఉపాధ్యక్షులు పురం కృష్ణమూర్తి,ఓర్సు ఆంజనేయులు,కార్యవర్గ సభ్యులు ఓర్సు పవన్ కుమార్,ప్రసాద్ ,నాగయ్య,లక్ష్మీనారాయణ,జయరాంను ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా మదనపల్లె,పీలేరు, తంబళ్లపల్లి,రాయచోటి,గాలివీడు తదితర మండలాల్లో నెలకొని ఉన్న చేనేతల సమస్యలను పరిష్కరించాలన్నారు.11 రకాల చేనేత వస్త్ర ఉత్పత్తుల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చెయ్యాలి, నేతన్న నేస్తం పథకాన్ని 24 వేల నుండి 48 వేలకు పెంచాలి,చేనేత వస్త్ర ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయరాదు - వైసిపి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచనను విరమించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఉప్పలపాటి యోబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన పులివెందుల మెడికల్ కాలేజ్‌కు 50 సీట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించడం శుభపరిణామం అని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 05 మెడికల్ కాలేజీలు అందుబాటులో కూడా వచ్చాయన్నారు. పులివెందుల మెడికల్ కాలేజీకు కేటాయించిన 50 సీట్లను కూటమి ప్రభుత్వం వద్దనడం ఏమిటని ప్రశ్నించారు.కొత్తగా ఏర్పాటు చేయాల్సిన 12 మెడికల్ కాలేజీలకు నిధులను వెంటనే కేంద్ర ప్రభుత్వం నుండి తెచ్చి కళాశాలలను నిర్మించాలని ఆయన కోరారు.

నేడు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో 1 నుండి 19 సంవత్సరాల వయసున్న పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందని స్థానిక పీహెచ్‌సీ సూపర్‌వైజర్ ఓబులేసు,ఆరోగ్య విస్తరణ అధికారి రవిశంకర్‌రాజు తెలిపారు. ఈ మాత్రల వినియోగం ద్వారా పిల్లల్లోని నులిపురుగుల నిర్మూలన జరుగుతుందని వారు వివరించారు. ఏదేని అనివార్య కారణాలతో నేడు మాత్రలను పొందలేని వారు ఈ నెల 25వ తేదీన కూడా పొందవచ్చునని వారు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విశ్వేశ్వరయ్య ఆదర్శంగా తీసుకోవాలి

కడప ఎమ్మెల్యే రెడ్డమ్మ గారి మాధవి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : యువ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోవాలని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రెడ్డప్పగారిశ్రీనివాసరెడ్డిలు అన్నారు. ఆదివారం మోక్షగుండం విశ్వేశ్వరయ్య 164 వ జయంతి 57 వ ఇంజనీరింగ్ డే సందర్భంగా నగరంలోని ఇంజనీరింగ్ భవన్ నందు ఏర్పాటుచేసిన సమావేశానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు రఘునాథ్, వర్థ రాజన్ ఏ. వెంకటేశ్వర్లు ఆదినారాయణ రెడ్డిలు మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ మొదలుకొని దాదాపు 100 సంవత్సరాల నుండి మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని ఇంజనీరింగ్ డే గా మనం జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రపంచ దేశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు మరువలేనివని కొనియాడారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య సేవలు భారతదేశంలోనే కాకుండా రష్యా అమెరికా ఇంగ్లాండ్ దేశాలలో సేవలందించారని తెలిపారు. ఇంగ్లాండులో కట్టిన ఒక డ్యామ్ ఇండియా అని వచ్చేలా డిజైన్ చేశారని డ్యాం పూర్తి అయ్యేంతవరకు ఆ విషయం ఇంగ్లాండ్ వారికి కూడా తెలియకుండా చేశారని తెలిపారు. పూర్తి అయిన తర్వాత డిజైన్ మార్చలేరు కాబట్టి ఇప్పటికీ ధ్యాం పేరు ఇండియా రూపంలో వెలిసింది అన్నారు. ఇంతటి మహా మేధావి నీ యువ ఇంజనీర్లు ఆదర్శంగా తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలో మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆస్థాన ఏ గౌసియా పీఠాధిపతి సయ్యద్ షా గౌస్ పీరా ఖాద్రి ముస్లిం సోదరులు శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సయ్యద్ షా గౌస్ పీరా ఖాద్రి పావురాలను ఎగురవేశారు. శాంతియుత ర్యాలీ అంబా భవాని దేవాలయము, గాంధీ సర్కిల్, ఎంపీడీవో కార్యాలయం, సాయిరాం థియేటర్ వద్ద చేరుకుంది.అనంతరం సయ్యద్ షా గౌస్ పీరా ఖాద్రి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త మార్గంలో నడుచుకోవాలని పరుల పట్ల ప్రేమ, చూపించాలని తెలిపారు.

కూలిన రక్షణ గోడకు మరమ్మతులు చేపట్టండి

విషపురుగులతో విద్యార్థులకు పొంచివున్న ప్రమాదం

విశాలాంధ్ర-గాలివీడు: కరిమిరెడ్డి గారిపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కూలిన ప్రహరీ గోడకు మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. గాలివీడు మండలం గోరాన్ చెరువు గ్రామంలోని కరిమిరెడ్డి గారి పల్లె ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో గత ఐదు సంవత్సరాల క్రితం ప్రహరీ గోడ కూలిపోయింది.పాఠశాల సిబ్బంది గ్రామస్థులతో కలసి పలుమార్లు ఈసమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో రక్షణ గోడ లేమికారణంగా కొందరు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మార్చుకున్నారు.మరోవైపు పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగిపోవడంతో విషసర్పాలకు ఆవాసంగా మారింది.

రూ.36 వేలు పలికిన గణేశుని లడ్డు

విశాలాంధ్ర- నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ రెడ్డివారి వీధి వద్ద ఏర్పాటుచేసిన వినాయక స్వామి లడ్డు వేలం పాటలో ప్రదీప్ కుమార్ (పత్తి) రూ. 36 వేలు కు పాడి లడ్డూ దక్కించుకున్నారు. అనంతరం స్వామి నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌తో దురుసు.. కోట పారిశుధ్య ఉద్యోగినిపై చర్యలు

విశాలాంధ్ర- సిద్దవటం : సిద్దవటం కోటలోకి కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లేందుకు కారులో వచ్చిన సిద్దవటం తహసీల్దార్ కు గేటు తాళాలు తీయకుండా కోటలో పనిచేసే పారిశుధ్య ఉద్యోగిని దురుసుగా ప్రవర్తించిన సంఘటనలో పారిశుధ్య ఉద్యోగినిపై సంబందిత శాఖ అధికారులు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. పారిశుధ్య ఉద్యోగిని దురుసు ప్రవర్తనపై స్పందించిన తహసీల్దార్ సంబందిత పురాతత్వసర్వేక్షణ ఎంటిఎస్ సిబ్బందిని పిలిపించి గేటు తాళాలు తీయించారు. ఈ మేరకు పురాతత్వసర్వేక్షణ జిల్లా అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది. అంతేగాక కోటలో పనిచేసే మహిళా పారిశుధ్య ఉద్యోగిని పట్ల ఇటీవల పలు ఆరోపణలున్నాయి. కోట వద్ద పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు తాళాలు తీయకపోవడం, కోటలోకి వెళ్లే గేటు ఎదుట కుర్చీలో కాలిమీద కాలు వేసుకుని కూర్చోవడం, కోటలో వీడియోలు తీసుకునే వారివద్ద నుంచి డబ్బులు తీసుకుని రసీదులు ఇవ్వకపోవడం వంటి ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల హైకోర్టు ఆదేశాలతో పురాతత్వ సర్వేక్షణ అధికారులు సయ్యద్ - షా - బిస్మిల్లా - షా ఖాద్రి దర్గా ముత్తవలి సయ్యద్ మగ్దూం పీర్ ఖాద్రికి ప్రధాన గేటు తాళాలు అప్పగించేందుకు రాగా వారి ఎదుటే ముత్తవలితో వాగ్వివాదానికి దిగగా పురాతత్వ అధికారులు ఆమెను మందలించారు.

మన భారతదేశం మతసామరస్యానికి ప్రతీక

మహమ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం అడుగుజాడల్లో నడవాలి

మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలో మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకుని అల్మాస్ పేట నుండి 1వ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా ,7 రోడ్లు మీదుగా, ఎన్టీఆర్ కూడలి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా తో పాటు మత పెద్దలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు. మన దేశం మతసామరస్యానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరు మహమ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం అడుగుజాడల్లో నడవాలని బి.అంజాద్ భాష అన్నారు. మహమ్మద్ ప్రవక్త సల్లేవుల్లాహు వసల్లం అల్లా పంపిన చివరి ప్రవక్తగా పంపడం జరిగిందని అన్నారు. ఆ ప్రవక్త కేవలం ముస్లింలకే కాకుండా యావత్తు మానవాళికి ప్రవక్తగా పంపడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఆయన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ రాష్ట్ర ప్రజలు, బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ సుఖ శాంతులతో సుభిక్షంగా ప్రతి ఒక్కరు కూడా ఉండాలని ఆ దేవున్ని ప్రార్థించడం జరిగిందని చెప్పారు.

In the Court of the Juniour Civil Judge Court Kamalapuram
O.S.No. 82/2022
K. Nagarathnamma ...Plaintiff
V/S
S. Venkata Swamy ...Defendent.

ప్రకటన

ఇందుమూలముగా తెలియపరచడమేమనగా నా క్లయింట్ అయినటువంటి కె. నాగరత్నమ్మ మీ పై వెంకటస్వామి ప్రతివాదిగా నిన్ను ఈ కేసు నందు చేర్చడమైనది. పలు దఫాలుగా నేను కోర్టుకు బత్తా కట్టి ఉన్నాను. మీరు కోర్టుకు రానందున కోర్టు వారి ఉత్తర్వు మేరకు, మీరు ఈ కుసునందు ప్రతివాదిగా ఉన్నదున తేది: 17-09-2024న ఉదయం 10.00 గంటలకు నీవు కానీ, నీ తరపున వకీలుకానీ హాజరు అయి అభ్యంతరం ఉంటే తెలియపరుచు కోవలసిందిగా కోరడమైనది. లేని యెడల నీ పై పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా తేది: 17-09-2024న ఉదయం 10:00 గంటలకు

//బై కోర్టు ఆర్డర్//

బి. పుష్పరాజు, బి.ఎ.,బి.ఎల్.,
వాది తరపున న్యాయవాది.
కమలాపురం.

ఏలూరు ఎంపీకి చెన్నూరులో ఘనస్వాగతం

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరులో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌యాదవ్‌కు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఎంపీగా గెలిచి మొదటిసారి మైదుకూరుకు వస్తున్న శుభసందర్భంగా ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం శివారెడ్డి మాట్లాడుతూ చిన్నతనంలోనే పెద్ద స్థాయికి ఎదిగిన వ్యక్తి పుట్టా మహేష్‌యాదవ్ అని తండ్రికి తగ్గ తనయుడుగా ప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఇలాగే జీవితంలో ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కడప చెన్నై రహదారిపై లారీ దగ్ధం

విశాలాంధ్ర- సిద్ధవటం : కడప చెన్నై జాతీయ రహదారిపై లారీ (1728) ముద్ద నూరు నుండి చెన్నైకి ఇసుక తీసుకెళ్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగి లారీ దగ్ధమైనది. ఈ విషయాన్ని తెలుసుకున్న ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ మండల ఎస్సై చిరంజీవి చేరుకుని ప్రమాద ఘటనపై విచారిస్తున్నారు. రెండు కిలోమీటర్ల వాహనాలు పూర్తిగా నిలిచిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. వాహనాలు నడుస్తున్నాయి.

మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టినరోజు అన్నదానం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ , డయాలసిస్ సెంటర్ నందు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా సుమారు 100 మందికి, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ నిర్మల్ కుమార్, ధీరజ్, బత్తుల హరిబాబు, ప్రవీణ్,రోషన్,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలలో విజేతలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఈనెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు జరిగిన జాతీయ సబ్ జూనియర్ టైక్వాండో పోటీలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఆగ్రాలో జరిగింది. ఈ పోటీలలో పొరుమామిళ్ళ కి చెందిన క్రీడాకారులు 2 మెడల్స్ సాధించినారు. 1ఎ నదీస్ బ్రాంజ్, 2 ఎస్. సాయి కృష్ణ తేజ బ్రాంజ్, సాధించారని. వారియర్స్ అకాడమీ కోచ్ సుభాష్ తెలిపారు. రాబోయే ఇతర జాతీయ మరియు అంతర్జాతీయ పోటీలలో పాల్గొని మన జిల్లాకు, అలాగే రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. సుభాష్ రఫీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులకు జిల్లా సెక్రటరీ నాయబ్ రసూల్ అభినందనలు తెలిపారు.

ఆనంద నిలయ కాలనీలో మౌలిక వసతులు - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి :రాయచోటి పట్టణంలోని ఆనంద నిలయ స్వగృహ కాలనీలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆనంద నిలయ స్వగృహ కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనంద నిలయ స్వగృహ కాలనీలోని ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కాలనీలో ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, వీధిలైట్లు వంటి సమస్యలను పరిష్కరించి కాలనీని సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కాలనీ, ప్రతి గ్రామంలో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. దీంతో రాయచోటి పట్టణంలోని ఆనంద నిలయ స్వగృహ కాలనీలో సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే స్మశాన వాటికకు స్థలం కేటాయించడం జరుగుతుందన్నారు.కాలనీలో అవసరమైన ప్రతి చోటా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేసి మురికినీరు బయటకు పోయేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా ఆనంద నిలయ స్వగృహ కాలనీ ప్రజలు మంత్రివర్యులకు పలు సమస్యల గురించి అర్జీలు సమర్పించారు. సమస్యలన్నీ వెంటనే పరిష్కరిస్తామని మంత్రివర్యులు వారికి హామీ ఇచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి "ప్రజాదర్బార్" :జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాధర్భర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలం,

బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యలో హాజరయ్యారు.

శ్రీ నేత్రాలయ ఐ క్లినిక్ ను ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్డులో నూతనంగా నిర్మించిన శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రిని సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.కంటి వైద్యులు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి కంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. రాబోయే రోజుల్లో శ్రీ నేత్రాలయ ఆసుపత్రి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రాయచోటి పట్టణంలోని అత్యంత ప్రసిద్ధి చెందిన నమాస్ గిరి దర్గాలో సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. రాయచోటి పట్టణంలోని మదనపల్లె రోడ్డులో ఉన్నఅజయ్ రెసిడెన్సి లో మసూద్ వలిమా ఫంక్షన్‌లో సోమవారం రాష్ట్ర రవాణా యోజన క్రీడ శాఖ మంత్రి మంటపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యోజన క్రీడ శాఖ మంత్రి మల్లెపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

విశాలాంధ్ర-బద్వేలు : సాహితీ లోకానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మనీ కిరీటం గానుగపెంట హనుమంతరావు అని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ స్థానిక అన్నారు. సోమవారం బద్వేల్ లోని స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో గానుగపెంట హనుమంతరావు 78వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ సాహిత్య రంగానికి గానుగపెంట హనుమంతరావు సేవలు వెలకట్టలేనిదని, దేశవ్యాప్తంగా తెలుగుభాషకు ఆయన చేసిన కృషి గర్వించదగ్గరన్నారు.ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సంగీత సాహిత్య కళాకారులను ఆయన ఘనంగా సన్మానించారు.

కోనగవేశ్వరుడికి పున్నమి వెలుగులు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం ఈ.కొత్త పల్లి గ్రామ పంచాయతీ మోట్నూతలపల్లి గ్రామ సమీపంలో వెలసిన స్వయంభు శ్రీ కోనగవేశ్వర స్వామి దివ్యక్షేత్రం నందు దాతలు భక్తుల సహకారంో సంవత్సరం పాటు పౌర్ణమి పూజలు చేయు సంకల్పము లో భాగంగా 2022 మే నెల నుంచి పౌర్ణమి పూజలు ప్రారంభించి 2024 ఆగస్టు నెల వరకు అనగా 28 నెల పాటు పౌర్ణమి పూజలు దిగ్విజయముగా పూర్తిచేసుకొని 17-92024 మంగ్లవారం శివభక్తుల ప్రోస్తాహంతో 29 వ నెల పౌర్ణమి పూజలు సాయంత్రం 5 గం.నుంచి గణపతి పూజ,ఏకవార పంచామృత రుద్రాభిషేకము పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆలయ వ్యవస్థాపకులు పుష్పగిరి ఓబులరెడ్డి తెలిపారు. పూజాకార్యక్రమంలోపాల్గొని స్వామివారి ఆశీస్సులతో మీ ఇంటిల్లిపాది అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరారు. అదే రోజు రాత్రి 6 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. దాతలు 8309041460, 9440425422 పోన్‌పే నంబర్లను సంప్రదించాల్సిందిగా ఆయన విజ్ఞప్తిచేశారు.

వసతి గృహాలలో నెలకొన్న సమస్యలను తక్షణం పరిష్కరించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదవ్ డిమాండ్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ప్రభుత్వ వసతి గృహాలలో నెలకొన్న విద్యార్థుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి బాలసుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మాదవ్ మాట్లాడుతూ భారతదేశంలో ఏఐఎస్ఎఫ్ కు ఘనమైన పోరాట చరిత్ర ఉందన్నారు.దేశం కోసం ఎంతో మంది విద్యార్థులు బలిదానం చేసుకున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ లో విద్యకు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.వసతి గృహాలలో విద్యార్థుల వద్ద పనులు చేయిస్తున్న సంబంధిత సిబ్బందిని విదుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.నిత్యం విద్యార్థులకు అందుబాటులో ఉంటూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్)ను బలోపేతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో నియోజకవర్గ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శిగా నాగేంద్ర, ప్రవీణ్ లను ఎన్నుకున్నారు.

ఎస్సీ వర్గీకరణ జోలికొస్తే టిడిపి, బిజెపికి బుద్ధి చెబుతాం

మాలమహానాడుజాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్ కుమార్ హెచ్చరిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎస్సీ వర్గీకరణ జోలికొస్తే టిడిపి, బిజెపి లకు పతనం తప్పదని రాయలసీమ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్ కుమార్ హెచ్చరించారు. సోమవారం నగరంలోని స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఏడుగురు జడ్జీలతో కూడిన కమిటీ ఇచ్చిన తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ల ఎత్తి వేయడానికి కుట్ర పూరితంగా పన్నుతోందని మండిపడ్డారు. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన యస్సీ రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. 2014 లో ఎస్సీ వర్గీకరణ జోలికి రావడం వల్లే టిడిపి ప్రభుత్వం చంద్రబాబు అధికారం కోల్పోయారని విమర్శించారు. ఆర్టికల్ 341 ప్రకారం సవరణ చేయకుండా విభజించే హక్కు ఎవరికీ లేదన్నారు. మందక్రిష్ణ మాదిగ బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీకి తాకట్టు పెట్టారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఏక పక్ష నిర్ణయం తీసుకుంటే న్యాయ వ్యవస్థ మీద ప్రజల్లో విశ్వాసం కోల్పోతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానానికి తూట్లు పొడిస్తే ప్రజా క్షేత్రంలో న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని అలా చేయడం కుదరదని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

ఎస్సీ వర్గీకరణ కు ఏ పార్టీ మద్దతు తెలిపినా ఆ పార్టీ కి బుద్ధి చెబుతామన్నారు. అనంతరం రాయలసీమ ఇన్చార్జి మిట్టా సునీత కుమారి మాట్లాడుతూ గతంలో మాల మాదిగలు టిడిపికి మద్దతు తెలిపి గెలిపించారని చెప్పారు. చంద్రబాబు మాత్రం మాలల పట్ల వివక్ష చూపుతు న్నారని ఆరోపించారు. మళ్లీ ఇప్పుడు ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో ఎస్సీ వర్గీకరణను తెరపైకి తెచ్చి మాల, మాదిగల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపితే బుద్ధి చెబుతా మని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి సాతిరి లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షుడు నర్రా వెంకట సుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మొలక గోపాల్, జిల్లా ఆర్గనైజర్ పందిటి రవికుమార్ పాల్గొన్నారు.

పులివెందులపై అంత కక్ష ఎందుకు?:తులసిరెడ్డి సూటి ప్రశ్న

విశాలాంధ్ర-వేంపల్లి:చంద్ర బాబు ప్రభుత్వ అసమర్థత, చేతగానితనం,నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రం 2024- 25 విద్యా సంవత్సరం లో 700 సీట్లను కోల్పోయిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విరుచుకు పడ్డారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మదనపల్లి,మార్కాపురం, ఆదోని, పులివెందుల,పాడేరు మెడికల్ కళాశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి వుంటే ఒక్కొక్క కళాశాలకు 150ఎంబీబీఎస్ సీట్ల చొప్పున 750 సీట్లు వచ్చివుండేవన్నారు. చంద్రబాబు ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించనీ కారణంగా ఒక్క పాడేరు మెడికల్ కళాశాలకు మాత్రం 50 సీట్లు కేటాయించిందన్నారు.పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం వైఖరి గర్హనీయమన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఈ మెడికల్ కళాశాలను నిర్వహించలేమని చంద్రబాబు ప్రభుత్వం 2024 సెప్టెంబర్ 10న లేఖ రాశారన్నారు. దీంతో 2024 సెప్టెంబర్ 11న ఎన్ఎంసీ అనుమతి పత్రాన్ని ఉపసంహరించుకుందన్నారు. దేవుడు వరమిస్తే పూజారి అడ్డుకున్నట్లుంది చంద్రబాబు ప్రభుత్వం నిర్వాకం. ఏ ప్రభుత్వం ఇలా చేయదు.సిగ్గు చేటు.ప్రభుత్వ అసమర్థతకు ఇది పరాకాష్ట అన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి: ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: గత 15ఏళ్ల నుంచి కాంట్రాక్ట్ ఉద్యోగం చేస్తున్న వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సర్వజన ప్రభుత్వ వైద్యశాలను సోమవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సందర్శించారు. అక్కడ జీవో 115ను రద్దు చేయాలని నిరసన వ్యక్తంచేస్తున్న వైద్యసిబ్బందికి సంఘీభావం ప్రకటించారు. సుదీర్ఘంకాలం పాటు విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. వైద్య సిబ్బంది చేపట్టిన ధర్నారు ఆయన ఫోన్ ద్వారా ప్రిన్స్‌పల్ సెక్రటరికీ వివరించారు. అలాగే వైద్య సిబ్బంది సమస్యలను కూడా వివరించారు. వైద్యసిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

జాతీయ నులి పురుగుల నిర్మూలనను విజయవంతం చేద్దాం : డిఎంహెచ్ఓ కొండయ్య

విశాలాంధ్ర-రాయచోటి :రాయచోటి జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి కార్యాలయంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన రోజు (ఎన్.డి.డి.) ప్రోగ్రాంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య ఒక ప్రకటన విడుదల చేసారు. ఈనెల 17వ తేదీన నిర్వహించబోవు "జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం" పై ఇప్పటికే జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆల్‌బెండజోల్ మాత్రలు, ఐ.ఈ.సి.సామాగ్రి కూడా పంపిణీ చేశారు. మన జిల్లాలో సం.1 నుండి 19 సం. వయస్సు లోపల గల లక్ష్యం పిల్లలు 406121 మంది ఉన్నారు. వీరందరికీ ఈ నెల 17వ తేదీన అల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్రలు మింగించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్.డి.డి.ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఇంతియాజ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, డిగ్రీ, పాలిటెక్నిక్, నర్సింగ్ జూనియర్ కళా శాలలో ఉన్న 1 నుండి 19 సంవత్సరం లోపు పిల్లలకు అల్బెండజోల్ 400 మీ.గ్రా మాత్రలు మధ్యాహ్నం భోజనం అనంతరం పంపిణీ చేస్తామని తెలిపారు. 17వ తేదీన మాత్రలు తీసుకోని వారి కొరకు ప్రత్యేకంగా 25వ తేదీన మాప్ అప్ నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కే. ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివప్రతాప్ నాయక్, అన్నమయ్య జిల్లా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ అధికారి డాక్టర్ శివప్రతాప్, ఎన్.డి.డి.ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ ఇంతియాజ్ డి.ఈ.ఓ (అర్. బి.ఎస్.కే) వీరనరసింహులు, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

మెడికల్ షాపును ప్రారంభించిన ఇంఛార్జి, ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని చిన్న ఓరంపాడు క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ఉదయం గొబ్బిళ్ల చంగల్ రాయుడు, సాయి చందు ఆహ్వానం మేరకు టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, తనయులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, కూటమి ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూపానందరెడ్డి మాట్లా డుతూ ప్రజలకు అందుబాటులో మెడికల్ షాపును ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించరాదని మెడికల్ షాపు నిర్వాహకులకు సూచించారు. మెడికల్ షాపు నిర్వాహకులు రూపానం దరెడ్డి కి, తనయులు సాయి వికాస్ రెడ్డికి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కి శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల మల్లిఖార్జున రెడ్డి, రాజగుంట సర్పంచ్ గుత్తి నరసింహ, మహేంధర్ రెడ్డి, నల్లంశెట్టి యానాదయ్య,వై కోట బాలాజీ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైవియు అక్రమ నియామకాలపై విచారణ చేపట్టాలి

ప్రొసీడింగ్స్‌లో అవినాష్ రెడ్డి, సజ్జల లెటర్‌లను కోడ్ చేశారు

అక్రమాలపై హై కోర్టులో పిల్ దాఖలు చేస్తాం

వి గంగా సురేష్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి హెచ్చరిక

విశాలాంధ్ర-కడప రూరల్ : యోగి వేమన విశ్వవిద్యాలయంలో 2019 నుండి 2024 వరకు జరిగిన బోధినేతర సిబ్బంది అక్రమ నియామకాలపై విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్నత విద్యా మండలిలో విశ్వవిద్యాలయాలలో అనుకూలమైన వ్యక్తులను నియమించుకుని అవినీతి అక్రమాలకు అనైతిక కార్యకలాపాలకు విచ్చలవిడిగా పాల్పడ్డారన్నారు. కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాశ్ రెడ్డి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బావమరిది వైవియు ప్రొఫెసర్ ఈసీ సురేంద్ర నాథ్ రెడ్డిలు యోగి వేమన విశ్వవిద్యాలయాన్ని తన చెప్పు చేతుల్లో పెట్టుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్నారు. కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, పభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, వైయస్ భారతి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి , ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, డిప్యూటీ సీఎం అంజద్ భాష లెటర్ ఇచ్చారని కొందరికి , ఇలా చెప్పుకుంటూ పోతే ఒకరు ఇద్దరు కాదు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఎవరు చెప్పినా కాదనకుండా అందరికీ ఉద్యోగాలు అమ్ముకున్నారన్నారు.అధికారికంగా జరిగే ప్రొసీడింగ్స్‌లో సైతం కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవి నాష్ రెడ్డి, అప్పటి ప్రభుత్వ సలహాదారుల సజ్జల రామ కృష్ణారెడ్డి లెటర్స్‌ను రిఫరెన్స్‌గా కోడ్ చేశారు. 2019 నుండి 2024 మార్చి వరకు అవుట్ సోర్సింగ్ 73, డైలీ వేజెస్ 53, కాంట్రాక్ట్ బి57,పీస్ మీల్ బి5, కాంట్రాక్ట్ బి3 మొత్తం 191 బోధనేతర సిబ్బంది నియామకాలు చేపట్టారు. నోటిఫికేషన్ లేకుండా సిపిడిబి కో ఆర్డినేటర్ గా సంపత్ నియమించి అతనికి 70వేలు జీతం ఇస్తున్నారు. డైలీ వేజ్ వర్కర్స్ " పేరుతో 2019 నుండి 2024 మార్చి వరకు 53 మందిని, 2023 లో కాంట్రాక్ట్ పేరుతో 57 మంది దగ్గర లక్షల రూపాయలు వసూలు చేసి అక్రమంగా నియమించారు. వైవియు ఉపకులపతి ఆచార్య ఎమ్ .సూర్య కళావతి, కుల సచివులు ఆచార్య విజయ రాఘవ ప్రసాద్, ఉపకలపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు వై పి వెంకటసుబ్బయ్యలు విచ్చలవిడిగా డబ్బులు వసూలు చేసి ఇష్టం వచ్చినట్లు అక్రమ నియామకాలు చేపట్టారన్నారు.అవినీతి అక్రమాలకు పాల్పడిన వారందరిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఈ విషయంపై ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తామని కోర్టులో పిటీషన్ వేస్తున్నామని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేవా రాహుల్, నాయకులు నాగార్జున, సంజీవ్‌లు పాల్గొన్నారు.

ఖాజీపేటలోని పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

విశాలాంధ్ర - ఖాజీపేట : ఖాజీపేట మండల పరిధి లోని బాయ్స్ హై స్కూల్, కస్తూర్బా స్కూల్, గర్ల్స్ హై స్కూళ్ల, మోడల్ స్కూల్ , ఆంజనేయ కొట్టాల పరమేష్ స్కూల్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నాయకులు ప్రభుత్వఅధికారులకు పత్రికాముఖంగా తెలియజేశారు. ఖాజీపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఎస్ ఎఫ్ ఐ ఖాజీపేట మండల కార్యదర్శి అభినయ్ మాట్లాడుతూ ఖాజీపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేవని, అలాగే టీచర్ల కొరతఉందని, ముఖ్యంగా జెడ్ పి హెచ్ ఎస్ బాయ్స్ హై స్కూల్‌లో క్లాస్ రూమ్ చుట్టూ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు సునీల్, హేంసుందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీరంగని నూలుపూజ ఉత్సవాలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలో వెలసిన శ్రీరంగనాథస్వామి నూలుపూజ ఉత్సవాలు సోమవారం ఘనంగా ముగిశాయి. ప్రతి ఏటా సెప్టెంబరులో నూలుపూజ ఉత్సవాలు, ఫిబ్రవరిలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో స్వామివారికి రోజుకొక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చివరిరోజున స్వామి వారు హంస వాహనంపై దర్శనమిచ్చారు. దీంతో ఈ ఏడాది శ్రీరంగనాథస్వామి నూలుపూజ ఉత్సవాలు విజయవంతమైనట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. స్వామివారి కరుణ కటాక్షములు ఉండాలని ఆయన కోరారు.

ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-వేంపల్లి: ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేపీ నేతలు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య కుటుంబం లో పుట్టి తన అసమాన్య ప్రతిభ తో జాతీయ స్థాయి వరకు ఎదిగిన వ్యక్తి సత్యకుమార్ అని అన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చడమే లక్ష్యం పనిచేస్తున్నారని తెలిపారు. వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నియామకం మంత్రి సహకారంతో చెప్పాడతామని చెప్పరు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్, టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీర భద్ర, వేమకుమార్, సీనియర్ నాయకులు లక్ష్మి రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సబ్యులు ఎన్ సునీల్ కుమార్, జనసేన నాయకులు సొక్కం మల్లి కార్జున,నంద కిషోర్, దేవా,నవీణ్ కుమార్ చరణ్,దంపెట్ల హరికృష్ణ పాల్గొన్నారు.

నేడు పుట్టా బ్రదర్స్‌కు మద్దతుగా బైక్ ర్యాలీ

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని బ్రహ్మ సాగర్, రిజర్వాయర్లలో ఎడమ కాల్వ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసేందుకు మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, ఏలూరు పార్లమెంటు సభ్యులు, పుట్ట మహేష్ కుమార్ యాదవ్, పి,ఆర్,కె హాస్పిటల్ ఎండి పుట్టా రవికుమార్ యాదవ్, విచ్చేసిన సందర్భంగా మద్దతుగా టీడీపీ పుట్టా యువసేన తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు లింగాల దీన్ని పల్లె క్రాస్ రోడ్డు నుండి మండల కేంద్రంలోని బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్డు కూడలి వరకు బైక్ ర్యాలీ ఉంటుందని టీడీపీమండల అధ్యక్షులు, చెన్నుపల్లి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. 9:30 గంటలకు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆలయాన్ని దర్శించుకుంటారు. దర్శనం అనంతరం బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ను పరిశీలించి ప్రస్తుతం బ్రహ్మ సాగర్ లో ఉన్న ఎడమ కాల్వ గేట్లను ఎత్తి నీటిని కిందికి విడుదల చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి బద్వేల్ టీడీపీ మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ, బద్వేల్ తెలుగు యువ నాయకులు రిత్విక్ రెడ్డి, తెలుగు గంగ అధికారులు, టీడీపీ నాయకులు కార్యకర్తలు, పుట్టా అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా జరుగిన మిలాద్ ఉన్ నభి వేడుకలు

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల కేంద్రంలో సోమవారం మిలాద్ ఉన్ నభి వేడుకలు ఘనంగా జరిగాయి. మిలాద్ ఉన్ నభి సందర్భంగా ముస్లింలు ఖాజీపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఖాజీపేట బస్టాండ్ సర్కిల్ నుంచి ప్రారంభంమైన ర్యాలీ కమలాపురం రోడ్డు మీదుగా వెళ్లి అమ్మవార్ శాల, నాలుగురోడ్ల కూడలి నుంచి బైపాస్ రోడ్డు మీదుగా బస్టాండ్ సర్కిల్ చేరుకొని సర్వంకాన్ పేట వరకు ర్యాలీ కొనసాగింది.ఖాజీపేట మెయిన్బజారు మసీదు, ఇబిసి కాలనీలో మసీదు, సర్వం ఖాన్ పేట మసీదులో మిలాద్ ఉన్ నబీ పండుగను పురష్కరించుకొని మతాలకు అతీతంగా ముస్లింలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫయాజ్, ముస్లిం మత పెద్దలు, ముస్లిం మైనార్టీలు నాయకులు, హిమాములు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-తొండూరు:మడూరులో ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ అభ య ఆంజనేయ స్వామి ఆలయంలో కాలనీ వాసులు మండల పూజా కార్యక్రమాన్ని మహిళలు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఇంటికి ఒకరోజు చొప్పున 41 రోజులుగా నిత్య పూజా కార్యక్రమాలను నిర్వహించుకొని లోక కళ్యాణార్థమై ఘనంగా పూజలు నిర్వహించార్ను ఈరోజు చివరి రోజు కావడంతో భక్తులు తరలివచ్చి స్వామివారి కృపను పొందార్ను అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పాఠశాల వంట మాస్టర్లకు ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర-గుర్రంకొండ: మండలంలో మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహిస్తున్నటువంటి కుక్కం హెల్పర్‌లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఇవ్వబడింది .2024-2025 విద్యా సంవత్సరంలో మధ్యాహ్నం భోజన పథకం గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు సక్రమంగా రుచికరమైనటువంటి భోజనాన్ని అందజేయాలని తెలియజేయడమైనది ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు మరియు మాస్టర్ ట్రైనర్ గా వచ్చినటువంటి ఎస్ నాగమ్మ గారు కూడా హాజరయ్యారు.

ఝరికోన ప్రాజెక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలి

ఏఐటియుసి నియోజకవర్గ ఉపాధ్యక్షులు టీ ఎల్ వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు : కె.వి పల్లి మండలంలో ఉన్న ఝరికోన ప్రాజెక్టులో కార్మికులుగా పనిచేస్తున్న దాదాపు 49 మందికి పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ ఉపాధ్యక్షులు టీఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు సోమవారం ఆయన తిమ్మాపురం గ్రామంలో నారమాకుల మిట్టలో ప్రాజెక్టు కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ దాదాపు పది నెలల నుండి జరికోన ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మికులకు జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరికి వచ్చేది అరకొర జీతమైనా అది కూడా రాకపోవడంతో కుటుంబ అవసరాలు, పిల్లల చదువులు, కు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చిరుస్థాయి కార్మికులకు ప్రభుత్వం సక్రమంగా జీతాలు ఇచ్చి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఝరికోన ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులు రేయనక పగలనక కష్టపడుతూ ప్రజలకు నీటి సమస్య రాకుండా పరిష్కరిస్తూ గొడ్డుచాకిరీ చేస్తున్నాయన్నారని రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ కార్మికులకు, వాటర్ సప్లై కార్మికులకు నెలవారీగా జీతాలు పెండింగ్లో లేకుండా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్మికులు, ఆనంద బాబు, నాగరాజా ఎర్రయ్య, శివ భరత్ రెడ్డి, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

రూ.48116 పలికిన చక్కవాండ్లపల్లె వినాయకుడి లడ్డు

విశాలాంధ్ర- గాలివీడు: మండలకేంద్రంలోని చక్కవాండ్లపల్లె వినాయకుడి లడ్డు రూ.48116 కు రేవనూరి రాజ్ కుమార్ వేలంపాటలో దక్కించుకున్నారు.వారం రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆ లంబోదరుణ్ణి పూజించిన గ్రామ ప్రజలు,అనంతరం నిమర్జనం మహోత్సవాన్ని కూడా బాణాసంచా,డప్పులు వాయిద్యాల మధ్య అత్యంత వైభవోపేతంగా శోభాయాత్ర నిర్వహించారు.చివరి ఘట్టంగా స్వామి వారి లడ్డు ప్రసాదం,చెరుకులు, పట్టువస్త్రాలను వేలంపాటలో దక్కించు కోవడానికి భక్తులు పెద్దఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో తైక్వాండో పోటీలో సత్తా చాటిన శ్రీ సంగమహేశ్వర స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర - ముద్దనూరు : టెంపుల్ ఆఫ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఫస్ట్ ఓపెన్ స్టేట్ టైక్వాండో ఛాంపియన్ షిప్ 2024 కడప మునిసిపల్ స్టేడియంలోరాష్ట్ర శ్రీ సంగమహేశ్వర స్కూల్ కి చెందిన విద్యార్థులు జి. చిన్న ఓబులేసు ,వై రెడ్డి ప్రసన్న ఆదివారం జరిగిన పోటీలలో 2 బంగారు పతకాలు సాధించారని పాఠశాల కరెస్పాండెంట్ యస్ అబ్దుల్ గఫ్ఫార్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకారం అందించిన తల్లి తండ్రులకు సుమన్ మాస్టారుకి, స్వర్ణ పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

ఎంపీ పుట్టా మహేష్ యాదవ్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తనయుడు ఏలూరు పార్లమెంట్‌లో అఖండ విజయం సాధించి పార్లమెంట్ లో ప్రమాణస్వీకారం చేసి మైదుకూరు గడ్డపై అడుగుపెట్టిన ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ కి ఎయిర్పోర్టులో స్వాగతం పలికి శాలువా కప్పి సన్మానించిన కడప జిల్లా మాజీ గ్రంథాలయం డైరెక్టర్ ఏ.పీ.రవీంద్ర, దాసరి బాబు,కటార్ కృష్ణ, పాశం మారుతి, భూమిరెడ్డి రమణలు సన్మానించారు.మహేష్ యాదవ్‌కు స్వాగతం పలికేందుకు మైదుకూరు నుంచి బైక్ ర్యాలీతో బయల్దేరిన మైదుకూరు మునిసిపాలిటీ మండల రేషన్ డీలర్ల సంగం డీలర్ లు టీడీపీ కార్యకర్తలుపాల్గొన్నారు.

మదనపల్లి ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిలో పనిచేస్తున్న

ఆప్కాస్ సిబ్బందికి పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిలో పనిచేస్తున్న అప్కాస్ సిబ్బంది 26 మందికి పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 14 రోజు శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిలో లో దాదాపు 26 మంది అవుట్ సోర్సింగ్ (ఆప్కాస్) సిబ్బంది పనిచేస్తున్నారని వీరిలో నలుగురుకి 13 నెలలుగా,మరో 22 మందికి ఏడు నెలలుగా వేతనాలు రాలేదని, జీతాలు లేని కారణంగా ఆప్కాస్ సిబ్బంది కుటుంబ సభ్యుల పోషణ, పిల్లలు చదువులు,ఇంటి అద్దెలు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఆప్కాస్ సిబ్బంది ఒకవైపు డ్యూటీలు చేసుకుంటూ మరో జీతాలు కోసం రేపటికి 15 రోజులు గడుస్తున్నా రోజులుగా ఆసుపత్రి ముందు నిరసనలు తెలియజేస్తున్నా స్థానిక ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆప్కాస్ సిబ్బంది పట్ల సూపరింటెండెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా నన్ను మీరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు నేనేదో చూపిస్తాను ఔట్సోర్సింగ్ సిబ్బందిని బెదిరింపులకి గురి చేస్తున్నాడు కానీ రేపటి నుంచి కార్యక్రమాలు ఏరా విధముగా ఉంటాయి ఇలాంటి బెదిరింపులకి ఇక్కడ ఊరు భయపడే వాళ్ళు లేరు మేము అడుగుతున్నది మేము కష్టపడిన జీతాలు మటుకే మా జీతాలు మాకు ఇచ్చే దానికి వీళ్ళకి ఎందుకు ఇబ్బంది కానీ ఔట్సోర్సింగ్ వాళ్లకు మటుకు 24 గంటలు కష్టపడే వాళ్లకు మటుకు జీతాలు లేవు కానీ ఫ్యాన్లు కింద వచ్చి కూర్చొని ఫైల్ లో సంతకాలు చూసుకొని ఆ మాట ఈ మాట మాట్లాడుకోండి నెల నెల లక్షల జీతాలు పడుతున్నాయి కానీ కష్టపడే వాడికి మటుకు 13 నెలల నుంచి ఇంతవరకు జీతాలు లేదు మేము ఏ విధముగా బతకాలి అని మేము అడుగుతున్నాము అందుకనే అప్పులు చేసుకొని వడ్డీలకు తెచ్చుకొని తినాలని వచ్చింది అడుక్కొని దీనికి కారణం సూపరింటెంట్ నిర్లక్ష్యం వల్ల జీతాలు పడటం లేదు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పట్టణ కార్యదర్శి తిరుమల మురళి పెద్దన్న సుబ్రమణ్యం మృదుల మాధవి రేవతి తులసి ప్రభావతి అమ్మ ఉష చంద్రిక హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లాయర్ ద్వారా బేరసారాలు చేయడం తగవు

రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్

విశాలాంధ్ర-సిద్దవటం : పేరు చెప్పేందుకు ఇష్టపడని ఓ లాయర్ ద్వారా బేరసారాలు చేయడం తగవని రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ మండిపడ్డారు. మండలకేంద్రమైన సిద్దవటంలో సోమవారం ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఎఫ్ఓ వివేక్ వెనుక ఉన్న వైకాపా నేతలెవరో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎమ్ఎల్ఏ అకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ అటవీశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి చెబితే డీఎఫ్ఓ గ్రావెల్ మైనింగ్ చేయించారేమోనని వెల్లడించాలని తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో అన్నమయ్య జిల్లా డిఎఫ్ఓ వివేక్ పై స్పెషల్ స్క్వాడ్ డిఎఫ్ఓ శివకుమార్ విచారణ చేసి 500 లోపల 200 మీటర్ల రేడియస్ రిజర్వ్ ఫారెస్ట్ లో గత వైసీపీ పాలనలో పాలికొండను తవ్వి చెయ్యేరు నదిలో గ్రావెల్ మైనింగ్ చేసి రోడ్లు వేశారన్నారు. ఇసుక రీచ్ పేరుతో ఇసుక తరలింపుకు పాల్పడ్డారన్నారు. కొండలను తవ్వేసి ప్రకృతిని నాశనం చేయడంపై తాను గతంలో దినేష్ డిఎఫ్ వివేక్ కు అర్జీ ఇచ్చేందుకు యత్నించానని డిఎఫ్ అర్జీని తీసుకోకపోగా అర్జీ ఇవ్వడానికి వచ్చిన తనపై డిఎఫ్ఓ వివేక్ ఆగ్రహించడమే కాక పరుషపదాలుతో దూషించారని వాపోయారు. ఇటీవల పవన్ కళ్యాణ్ రాజంపేట పర్యటనకు విచ్చేసినప్పుడు ఆర్. అండ్. బి బంగ్లాలో డిఎఫ్ఓ వివేక్ పై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై స్పందించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ డిఎఫ్ఓ వివేక్ పై విచారణ చేపట్టమని అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ మేరకు యంత్రాలతో తవ్విన పాలకొండ సంఘటన స్థలంలో విచారణ చేపట్టిన స్పెషల్ స్క్వాడ్ డిఎఫ్ఓ శివకుమార్ మూలంగా తన ఉద్యోగం పోతుందని డిఎఫ్ వివేక్ ఓ పేరొందిన లాయర్ ద్వారా డబ్బులు ఎరచూపుతూ తద్వారా తనకు రాయభారం పంపారని, ఇది మంచి సంప్రదాయం కాదని ఆయన స్పష్టం చేశారు. ఈమేరకు వారికి నేను అలా లొంగే రకం కాదని వెల్లడించామన్నారు. నన్ను ఎవరు కొనలేరని నేను ప్రజాసేవకే కేవలం రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. నాకు బతకడానికి ఆ దేవుడు దయవల్ల ఎంతోకొంత ఉందని ఇలా అక్రమ సంపాదనకు లొంగనని దినేష్ తెలిపారు.

వేరువేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లె : వేరువేరు కారణాలతో పురుగుమందు తాగి ఇద్దరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కే సి పల్లిలో ఆటో నడపగా వచ్చే డబ్బంతా మద్యానికే ఖర్చు పెడుతున్నాడని సోమవారం ఓ వివాహిత విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. రామ సముద్రం మండలం, కుదురు చీమనపల్లెకు చెందిన ఆటో డ్రైవర్ జబ్బార్, పగలంతా ఆటో నడిపి వచ్చేడబ్బు సాయంత్రం మద్యానికే ఖర్చుపెట్టేస్తున్నాడు. ఈవిషయమై అయేషా సోమవారం భర్తను నిలదీసి గొడవపడింది. భర్త భార్యను కొట్టడంతో ఆమె మనస్థాపం చెంది, ఇంట్లోని విషం తాగిఆత్మహత్యాయత్నానికి పాల్పడిగా మదనపల్లెకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం ఆమె పరిస్థితి విషమించడంతో డాక్టర్లు రుయాకు రెఫర్ చేయక వారు తిరుపతి వెళ్లారు.

ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు ప్రొద్దుటూరులో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, ఒంటేరు భాస్కర్ రెడ్డి, చిరంజీవి రెడ్డి, ధారా సంతోష్ కుమార్, రాజాబాబు, సతీష్, సత్య యువసేన నాయకులు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ ఈవో కు వినతి

విశాలాంధ్ర-సుండుపల్లి: విరుపాక్షాలయం చెన్నకేశవ స్వామి ఆలయాల నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని,ఆలయ పూజారిని మార్చాలని దేవాదాయ శాఖ ఈవో కొండారెడ్డికి హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు,గోవింద మాలదారులు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు

ప్రొద్దుటూరు లో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలో మిలాద్ ఉన్ నబీ పండగను ఘనంగా నిర్వహించారు. అంజుమన్ అల్ ఇస్లాం కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దలు స్థానిక మైదుకూరు రోడ్డులోని నూరుల ఫంక్షన్ హాల్ నుండి సుందరచారుల వీధిలో గల ఆసార్ షరీఫ్ దర్గా వరకు ఘనంగా వేలాది మంది ముస్లిం సోదరులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రసాదం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంజుమన్ హాలే ఇస్లాం కమిటీ సభ్యులు వివిస్ ముక్తియార్, బొల్లవరం భాష, ఇలియాస్ ఖురేషి, స్వర్ణకారుల సంఘం ఇలియాస్, ముక్తియార్ మిత్ర బృందం, ముస్లిం పాల్గొన్నారు.

రాయచోటి నియోజకవర్గం అభివృద్దే తమ ధ్యేయం

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : రాయచోటి నియోజకవర్గం అభివృద్దే తమ ధ్యేయంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం లకిరెడ్డిపల్లి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భారీ జన సందోహం మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం మండల యువ నాయకులు మదన్‌మోహన్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజల ప్రేమ, అభిమానం ఎన్నటికీ మరువలేనని రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. గతంలో ఏ మంత్రి చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన 90 రోజులకే అవసరాన్ని బట్టి రాష్ట్రవ్యాప్తంగా కొన్ని వేల నూతన బస్సులను ప్రారంభించి రవాణా శాఖకు ఒక గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో శాశ్విత నీటి సమస్య పరిష్కరించేందుకు ఈ 90 రోజుల కాలంలో 56 నూతన బోర్లు వేసి మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. త్వరలో 15 వేల కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్ల నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇది పేదల ప్రభుత్వమని ఎవరు కూడా అధికారులకు ఒక రూపాయి కూడా ఇవ్వకుండా పనులు చేయించుకోవాలన్నారు. పేదల ఆకలి తీర్చడానికి సీఎం చంద్రబాబు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరుగుతోందని త్వరలో రాయచోటి పట్టణంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో ప్రతి ఒక్కరు పార్టీ అభివృద్ధికి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. టిడిపి కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నుంచి నూతన టిడిపి కార్యాలయం వరకు భారీ జన సందోహం మధ్య వారి ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లగ్గిరెడ్డిపల్లె పట్టణంలోని మూడు రోడ్ల సర్కిల్ కు చేరుకోగానే టిడిపి నాయకులు రాష్ట్ర రవాణా, శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి క్రేన్‌తో గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి, మండిపల్లి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, మండల యువ నాయకులు మదన్ అన్న, లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు జయరాం, మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్, ఏఐసీసీ మాజీ చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్, యువ నాయకులు ఆరీఫ్, డాక్టర్ షఫీ నాయక్, నసీరుద్దీన్, జనార్ధన్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పాపయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, చిన్నపరెడ్డి, రాజంపేట పార్లమెంటు యువ నాయక ుడు టోపిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, మండల యువ నాయకులు పక్కీరయ్య,లక్కిరెడ్డిపల్లె మండల అధ్యక్షులు జయరాం, మాజీ జడ్పీటీసీ రెడ్డయ్య యాదవ్, రాయచోటి, సంబేపల్లె, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మిట్స్ లో ప్రపంచ ఓజోన్ దినోత్సవం

విశాలాంధ్ర-మదనపల్లె:- అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల నందు ప్రపంచ ఓజోన్ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అడ్వైసర్ ఆర్ డాక్టర్ తులసీరామ్ నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రపంచ ఓజోన్ దినోత్సవం ను ఓజోన్ పొర పరిరక్షణ కోసం అంతర్జాతీయ దినోత్సవాన్ని సెప్టెంబర్ 16న జరుపుకుంటాము అని అన్నారు. ఓజోన్ పొర క్రమంగా క్షీణిస్తోందని, దానిని సంరక్షించేందుకు మనం కొన్ని చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని మనం జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు దీని గురుంచి అవగహన పెంచుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో కెమిస్ట్రీ విభాగాధిపతి రంజిత్ భాస్కరన్, ఫస్ట్ ఇయర్ కో ఆర్డినేటర్ డాక్టర్ చంద్ర మోహన్త, డాక్టర్ రష్మీ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి స్వచ్ఛత హి కార్యక్రమాలు: ఎంపీడీఓ

విశాలాంధ్ర- పీలేరు :నేటి నుండి అక్టోబర్ 2 వరకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు ప్రకారం ప్రతి గ్రామపంచాయతీలో స్వచ్ఛత సాహి కార్యక్రమాలు అన్ని గ్రామ పంచాయతీల నందు నిర్వహించబడతాయని పీలేరు ఎంపీడీఓ ఉపేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో వివిధ రకాల పారిశుద్ధ కార్యక్రమాలు డ్రైనేజీ కాలువలు, పూడికలు తీయడం, రోడ్డు సైడ్ మరియు వివిధ ప్రదేశాలలో నిల్వ ఉన్న చెత్త తొలగించడం, వాటర్ ట్యాంక్లు శుభ్రపరచడం అలాగే ఇతర పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి అక్టోబర్ 2 నాటికి అన్ని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా చేసి అక్టోబర్ 2న గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని కార్యక్రమాలు కూడా ప్రతి గ్రామపంచాయతీలోను ఆయా పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో ఈ15 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ ఉపేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు.

బొజ్జ గణపయ్య నీకు వందనాలయ్యా

విశాలాంధ్ర- రామసముద్రం: బొజ్జ గణపయ్య నీకు వందనాలు అయ్యా అంటూ భక్తులు ఆనందాల మధ్య నిమజ్జనం చేశారు సోమవారం మండల కేంద్రమైన రామసముద్రం ఆంజనేయ స్వామి కాలనీ గాజుల నగరంలోని వినాయక విగ్రహాలను మేళతాళాలతో జానపద కళాకారులతో నిమజ్జనానికి తీసుకెళ్లారు. అడుగడుగునా ఆటపాటలతో తమ ఆనందం వ్యక్తపరిచారు. మరచిన ప్రాచీన కళలను ప్రజలకు గుర్తు చేస్తూ భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

విశాలాంధ్ర-కొండాపురం: విజయవాడలో వరద ప్రవాహం ఎక్కువగా ఉండడం బుడమేరు వాగు తెగడంతో వేలాది ఇళ్లు, లక్షలాది మంది నిరాశ్రయులు అవ్వడం జరిగింది. వారిని ఆదుకోవడం కోసం ఇప్పటికే భారత కమ్యూనిస్ట్ పార్టీ తరపున విరాళాల సేకరణ చేపట్టారు. ఇందులో భాగంగా సీపీఐ జమ్మలమడుగు ఏరియా కార్యదర్శి సుబ్బారెడ్డి, సీపీఐ మండల అధ్యక్షులు మనోహర్ బాబు, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సుబ్బారావు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, మండలంలో విరాళాలు చేపట్టారు. దీని ద్వారా వచ్చిన 15070 రూపాయలు నగదు వరద బాధితుల సహాయార్థం పంపడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సోమవారం నాడు ఈద్ మిలాద్ ముబారక్ సందర్భంగా పెయింటర్ ఫరూక్ ప్రాణదాత సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలో యాచకులకు, వృద్ధులకు, సాధువులకు అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో చైర్మన్ సునీల్ కుమార్, నారాయణ రెడ్డి, చరణ్, శ్రీకాంత్, న్యాయవాది సుమంత్ పాల్గొన్నారు.

వ్యాధుల ఉధృతి నివారణ చర్యలతో అదుపు

విశాలాంధ్ర- పీలేరు : తేలికపాటి నివారణ చర్యలతో అంటు వ్యాధుల అదుపు సాధ్యమని మలేరియా సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్,హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం గూడరేవుపల్లి పల్లి పంచాయితీ రామానాయక్ తాండాలో "అవగాహన తో- అంటు వ్యాధుల అదుపు" అంశముపై అక్కడ ప్రజల అవగాహ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య సూచనలిస్తూ దోమ కాటు ఆరోగ్యానికి చేటు అని,మరియు ప్రతి ఒక్కరి మెరుగైన ఆరోగ్యం కోసం గృహాల్లో ఆహర పదార్థాలపై దుమ్ము దూళి పడకుండా ఈగలు వాలకుండా మూతలు పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి విద్యాసాగర్,హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, యం పి.హెచ్.ఇ.ఓ శ్రీనివాసులు, ఆశా కార్యకర్త అనిత ప్రజలు పాల్గొన్నారు.

గొంతు కోసి విద్యార్థి పై హత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లె :మదనపల్లెలోని బసినికొండ నెమలినగర్ వడ్డీ పల్లెలో విద్యార్థిపై ప్రత్యర్థులు గొంతు హత్యాయత్నానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపుతోంది. నెమలి నగర్ వడ్డిపల్లి లో ఉండే డిగ్రీ విద్యార్థి అఖిలేష్ (20) తో అదే ఊరికి చెందిన విష్ణు వర్గీయులు పలువురు వినాయకుడి విగ్రహం వద్ద ఆదివారం రాత్రి గొడవ పడ్డారు. గొడవ పెద్దది కావడంతో విష్ణు, వినయ్, పండు మరి కొంతమంది అఖిలేష్ ని చెట్ల పొదల్లోకి లాక్కెళ్లి కత్తితో గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడగా, కుటుంబ సభ్యులు సమాచారం తెలుసుకొని అక్కడికి వెళ్లి వారితో గొడవపడి గాయపడ్డ కుమారుడిని చికిత్స కోసం స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోరుకుంటున్నాడు. ఘటనపై తాలూక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆదర్శ పాఠశాలల అన్నమయ్య - చిత్తూరు జిల్లాల

కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర-మదనపల్లె: అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణం ఎస్టీయూ భవన్ నందు ఆదర్శ పాఠశాలల అన్నమయ్య - చిత్తూరు జిల్లాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎపిఎంఎస్ ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పి.మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల్లోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు 010 ద్వారా జీతాలు చెల్లిస్తున్నందున మరియు ఆదర్శ పాఠశాలలను ప్రభుత్వంలో విలీనం చేసినందువలన వెంటనే సర్వీస్ రూల్స్ అమలు చేయాలని అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా పరిషత్ పాఠశాలలకు ఎటువంటి సర్వీస్ రూల్స్ ఉన్నాయో అవే సర్వీస్ రూల్స్ లను ఆదర్శ పాఠశాలలకు కూడా వర్తింపచేయాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిరత్నం మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు వెంటనే హెల్త్ కార్డ్స్ మరియు మెడికల్ రీయంబర్స్మెంట్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ ఎల్లపుడూ సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆదర్శ ఉపాధ్యాయులకు బదిలీలు జరపాలని కోరారు. జిల్లా అధ్య క్షులు బాలాజీ చెన్నూరి మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల్లో మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టి ఆదుకోవాలన్నారు. జిల్లా కార్యదర్శి మోహన్ మురళి మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల్లోని ఖలీలను వెంటనే భర్తీ చేయాలన్నారు. జిల్లా ట్రెజరర్ నాగరాజాన్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న సీపీఎస్ అమౌంట్ను ఉపాధ్యాయుల ప్రాన్ అకౌంట్లో జమ చేయాలన్నారు. అనంతరం ఈ సమావేశంలో అన్నమయ్య-చిత్తూరు జిల్లాల నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు పి. మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిరత్నం, ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల మధుసూదన్, జిల్లా అధ్యక్షులు చెన్నూరి బాలాజీ, జిల్లా కార్యదర్శి మోహన్ మురళి, కోశాధికారి నాగరాజన్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్, మహిళా అధ్యక్షురాలు శెట్టిపల్లి శివకుమారి, మహిళా కార్యదర్శి యోజన గంది, ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి లతో పాటు మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపు అన్న క్యాంటీన్‌లు ప్రారంభం :కమిషనర్ వై ఓ నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అన్న క్యాంటీన్‌లో మౌలిక వసతులు పనితీరు ఎలా ఉన్నాయో అంటూ సోమవారం కడప మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వై ఓ నందన్ పరిశీలించారు. ఆయనతోపాటు సూపరింటెండెంట్ ఇంజనీర్ చెన్న కేశవ రెడ్డి, డిఈలు ఏఈలు ఇతర అధికారులతో కలిసి కడప పట్టణంలోని అన్నా క్యాంటీన్లను సందర్శించారు. ఈ సందర్శనలో జిల్లా పరిషత్ కార్యాలయం సమీపంలో, మున్సిపల్ కార్యాలయం పక్కన, పాత బస్టాండ్ వద్ద ఉన్న క్యాంటీన్లలో వివిధ సౌకర్యాలు, నిర్వహణ విషయాలు పరిశీలించారు. ఈ నెల 18వ తేదీన పెట్టిన అన్న క్యాంటీన్లలో ప్రారంభం కానున్న సందర్శనలో ప్రధానంగా నీటి సదుపాయాలు, ఫర్నిచర్, ఉపకరణాల నిర్వహణపై సమీక్ష జరిగింది. నీటి సదుపాయాలు తగిన ప్రమాణాలలో లభిస్తున్నాయా, ఫర్నిచర్ సక్రమంగా ఉన్నదా, క్యాంటీన్ వినియోగంలో ఉన్న పరికరాలు సమర్ధవంతంగా పనిచేస్తున్నాయా అనే అంశాలపై అధికారులకు కమిషనర్ పరిశీలన చేసి, తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యుజే కార్యనిర్వాహక కార్యదర్శిగా ఉమా మహేశ్వరి

విశాలాంధ్ర- ఖాజీపేట : ఏపీయూడబ్ల్యుజె ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కమిటిలో ఖాజీపేట మండలం ఆంజనేయ కొట్టాల గ్రామానికి చెందిన వనిపెంట ఉమామహేశ్వరి ని జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి గా ఎన్నుకున్నారు.. కేటీవీలో జర్నలిస్ట్‌గా యాంకర్‌గా పని చేస్తున్న ఉమా మహేశ్వరి ఏపీయూ డబ్ల్యుజె కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడటం తో ఆమె ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బా రెడ్డికి, సాయంకాలం దినపత్రిక ఎడిటర్ వెంకటరెడ్డి ఇతర పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్ట్ సమస్యలపై పోరాటంలో తన వంతు భాగస్వామ్యం వహిస్తానని తెలిపారు.

పేదలకు అందుబాటులో ఉచితంగా బాడీ ఫ్రీజర్ బాక్స్

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అద్వర్యంలో పేదలకు ఉచితంగా బాడీ ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేశామని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డు ఛైర్మన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ తెలిపారు. చిట్వేల్ రోడ్డు లోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బాడీ ఫ్రీజర్ బాక్స్ అందుబాటులో ఉంటుంది పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బాడీ ఫ్రీజర్ బాక్స్ అవసరమైన వారు వీరిని సంప్రదించాలన్నారు.ఛైర్మన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ 9492561669, అధ్యక్షులు ఎం చంద్రమోహన్ రాజు 9290 760996, కోశాధికారి పి నిరంజన్ బాబు 998 9589190 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు. సోమ వారం సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బోర్డు ఛైర్మన్ కీర్తిపాటి ప్రసాద్ వర్మ, ఎగ్జిక్యూటివ్ కమిటీ అధ్యక్షులు ఎం చంద్రమోహన్ రాజు, కోశాధికారి పి నిరంజన్ బాబు, డైరెక్టర్స్ టి.వెంకటరమణయ్య,సి నాగేంద్ర,పి ఉదయ్ శంకర్ రెడ్డి, మందల రామకృష్ణయ్య, ఎ.శ్రీనివాసులు, హెల్త్ బాలకృష్ణం రాజు,సి శ్రీనివాసులు(మోటర్ బైక్ మెకానిక్) పాల్గొన్నారు.

ఈక్రాప్ పంట నమోదుకు గడువు పెంపు.

విశాలాంధ్ర-తొండూరు.మండలంలోని వివిధ గ్రామాల పరిధిలో ఉన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంట వేసిన రైతుకు ఈక్రాప్ నమోదు ఈనెల 16వ తేదీ వరకు గడువు ఇచ్చింది కానీ కొన్ని ప్రాంతాల వరదల కారణంగా ఈ గడువును సెప్టెంబర్ నెల ఆఖరి వరకు పొడిగించారని వ్యవసాయాధికారి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంట వేసినా వివరాలను మండలంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద తమ యొక్క పంట వివరాలను నమోదు చేసుకోవాలన్నారు.

పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కోరిన రాజంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు భాస్కర్

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పార్లమెంట్ కేంద్రంగా పనిచేస్తున్న అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రాజంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బచోటి భాస్కర్ కోరారు. మంగంపేట పునరావస్తులను పరామర్శించేందుకు రాజంపేట మీదుగా వెళుతున్న రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని సోమవారం ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కలిసి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ 2014లో నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టినప్పటి నుండి రాజంపేట పాత్రికేయులు ఇళ్ల స్థలాలకై పోరాటం సాగిస్తున్నారని, గత వైసిపి ప్రభుత్వం లోను విలేకరులకు మొండి చేయి చూపించారని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లోనైనా రాజంపేట పాత్రికేయులను గుర్తించి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిస్వార్ధ సేవలు అందిస్తున్న పాత్రికేయులకు ఉండటానికి గూడు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

మండల పరిధిలోని పోలి గ్రామంలో 830 సర్వే నెంబర్ లో 9.60 సెంట్లు ప్రభుత్వ భూమి ఉందని, ఉన్నతాధికారులు పరిశీలించి తమకు అక్కడ ఇళ్ల స్థలాల మంజూరుకు ప్రయత్నించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి రాంప్రసాద్ రెడ్డిని శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఓబులేషు, శివయ్య నాయుడు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కోశాధికారి సునీల్, కార్యనిర్వాహక కార్యదర్శిలు కళ్యాణ్, శ్రీహరి, నరసింహ, సహాయ కార్యదర్శులు సి.నరసింహ, చామంచి వెంకటసుబ్బయ్య, దుర్గయ్య, కార్యవర్గ సభ్యులు జీవీ పీ ఆర్ కె రాయలు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

టైక్వాండ పోటీల్లో పీస్ స్కూల్ విద్యార్ధుల ప్రతిభ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని మరియాపురంలోని పీస్ ఇస్లామిక్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు కడప నగరంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి టైక్వాండ పోటీలలో పీస్ ఇస్లామిక్ స్కూల్ విద్యార్ధులు ఘనవిజయం సాధించారని కరస్పాండెంట్ సయ్యద్ గౌస్ పీర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా విద్యార్థులకు విద్యుత్ తో పాటు ఆటపాటల యందు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.మా విద్యార్థులు 2 గోల్డ్, 1 సిల్వర్, 1 బ్రోంజ్ గెలుచుకున్నారనీ తెలిపారు. వారిలో 6వ తరగతికి చెందిన షేక్. ఇబ్రహీం (గోల్డ్ మేడల్), సయ్యద్ ఇబ్రహీం ఖలీలుల్లా (గోల్డ్ మెడల్) 3వ తరగతికి చెందిన ఖాళీద్ (సిల్వర్ మెడల్), 6వ తరగతికి చెందిన సి.ఎస్. ఇసాక్ (బ్రోంజ్ మెడల్) సాధించినారని తెలిపారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు.. గ్రాండ్ మాస్టర్ బి.సునీల్

విశాలాంధ్ర-రాజంపేట: క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ బి.సునీల్ తెలిపారు. ఆదివారం కడపలో జరిగిన రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలలో పతకాలు సాధించిన క్రీడా కారులను అభినందిస్తూ సోమవారం జిఎంసిలోని మార్షల్ ఆర్ట్స్ అకాడమీ లో రాజంపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధుల ద్వారా పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ సునీల్ మాట్లాడుతూ తమ అకాడమీ నుంచి 14 మంది క్రీడాకారులు పోటీలో పాల్గొని పతకాలు సాధించినట్లు తెలిపారు.సబ్ జూనియర్ విభాగంలో ఎం.ప్రతీక్, వై.దక్షిత, కె.లేఖ్య, కె.పునీత్ జూనియర్ విభాగంలో బి.గౌతమ్, ఎం. రితేస్ (నాని) లు స్వర్ణ పతకాలు సాధించారని, టీ.కోమల్, వాఫిక్, యువన్ సాయి కృష్ణ, సాయి సాత్విక్‌లు రజతం, కె.బాలాజీ, కె.లాలిత్య హలర్ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. టైక్వాండో సాధనతో ఆరోగ్యంతో పాటు ఆత్మ రక్షణ, విద్యా, ఉద్యోగాలలో మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, సభ్యులు రాయల్, మధుసూదన్, శ్రీహరి, మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, కోచ్‌లు చంద్రశేఖర్, గంగారాం, కె.నాగ రాజ, ప్రముఖ ఆంగ్లభాష బోధకుడు యానాది, గణిత ఉపాధ్యాయులు హరి తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం..50వేలు ఆస్తి నష్టం

విశాలాంధ్ర -కడప : కడప నగరంలోని బికేం.స్ట్రీట్ లోని అమ్మవారిశాల వెనుక నివాస గృహము సోమవారం ఉదయం 9:30 సమయంలో అగ్నిప్రమాదంకి గురియైనది. సమాచారం జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి బసిరెడ్డి మరియు కడప అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదాన్ని పూర్తిగా నివారించడం అయినది. ఈ అగ్ని ప్రమాదంలో ఇంటి వాడుక సామానులు మరియు వారి వ్యాపారమునకు సంబంధించిన జీడిపప్పు బాదం పప్పులు, బిర్యానీ ఆకులు మొదలగునవి కొంతమేర కాలి నష్టం వాటిల్లినది. యజమాని ప్రకారము సుమారు రూ.50,000 ఆస్తి నష్టం జరిగినట్లు తెలియజేశారు.

కన్నుల పండువగా ప్రవక్త జన్మదిన మీలాదున్నబీ శాంతియుత ర్యాలీ

జామియా మసీదు పీఠాధిపతి సాదిక్ పాషా ఖాద్రి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ముస్లింలందరూ చేస్తున్న మీలాదున్నబి పండుగ శాంతి యుత ర్యాలీని సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదు వద్ద ఆస్థాన ఏ కమాలియా పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి ఆధ్వర్యంలో వందలాది మంది ముస్లిం సోదరులు చిన్నారులు, పెద్దలు కలిసి శాంతి ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ మెయిన్ బజార్, కూరగాయల మార్కెట్, పాత బస్టాండు, గాంధీ సర్కిల్, తాడిపత్రి రోడ్డు మీదుగా ఎంపీడీవో ఆఫీస్ రోడ్డు, సాయిరాం థియేటర్ వద్దకు చేరుకుంది. అనంతరం పలగాడి వీధి, గూడు మస్తాన్ వలీ దర్గావద్దకు చేరుకున్నారు.ఈ శాంతియుత ర్యాలీలో పీఠాధిపతి సోదరులు, కుటుంబీకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కౌన్సిలర్ ముల్లా జానీ,కౌన్సిలర్లు, పెద్దలు, చిన్నారులు పాల్గొన్నారు.

వృత్తి విద్యాకోర్సుల శిక్షణా తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: నేషనల్ అకాడెమి ఆఫ్ కన్స్ట్రక్షన్, ఆంధ్రప్రదేశ్ వారు పులివెందులలోని నాక్ ట్రైనింగ్ సెంటర్‌లో నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సౌజన్యంతో ఎలక్ట్రానిక్స్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ ద్వారా సమగ్ర శిక్ష అభియాన్‌లోని వృత్తి విద్య శిక్షకులకు ఫీల్డ్ టెక్నీషియన్ - హోం అప్లయెనెస్ జాబ్ రోల్‌లో శిక్షకులకు శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంబించినట్లు నాక్ అసిస్టెంటు డైరెక్టరు రాజేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కడప, అనంతపురం జిల్లాల నుండి 50 మంది వృత్తి విద్య శిక్షకులు హాజరయ్యారన్నారు. ముఖ్యఅతిథులు కడప జిసిడిఓ వి. విజయలక్ష్మి, సిఎస్. రావు, ఏం.ఈ.ఓ హాజరయ్యారని తెలిపారు. శిక్షకులకు శిక్షణ అనం తరం ధృవీకరణ పత్రాలు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు శ్రీ డి శ్యామ్ ప్రసాద్, శ్రీ నరేంద్ర కుమార్ అహుజలు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల విద్యార్ధులకు బంగారు పతకాలు

రాష్ట్రస్థాయి తైక్వాండోలో ప్రతిభ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఈ నెల 14,15 తేదీలలో కడపలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ 2024 సీనియర్ విభాగం పోటీలలో ఎర్రగుంట్లకు చెందిన విద్యార్థులు ఎస్. ఆయానుల్లా, డి.సుజేషాలోమ్ బంగారు పతకాలు సాధించగా ఎస్.హసనైకు వెండి పతకం దక్కింది. బాలికల విభా గంలో మహిదా, రిషితా బంగారు పతకాలు సాధించారు. ఎం.గమన వెండి పత కాన్ని, ఎం.గగన కాంస్య పతకాలను సాధించడం విశేషం. అలాగే జూనియర్స్ విభాగంలో బాలసాయిసాత్విక్, చంద్రకాంత్ బంగారు పతకాలను షామీర్ హుసేన్, ఎజిన్‌హిత్‌రెడ్డి వెండి పతకాలను సాధించారు.సబ్ జూనియర్స్ విభా గంలో పి.రెడ్డి సాకేత్, వెంకటసాయి, తులసీనాథ్, జశ్వంత్, కార్తీక్ బంగారు పతకాలను సాధించినట్లు సీనియర్ మాస్టర్ సుమన్‌బాబు, స్థానిక కోచ్ జాకటి రినేష్ తెలిపారు. కాగా ఈ పోటీలలో వివిధ జిల్లాల నుండి సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఎర్రగుంట్ల జిల్లా పరిషత్ క్రీడామైదానంలో విద్యార్థులకు తైక్వాండోలో శిక్షణ కొనసాగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.